RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 144 శుక్రవారం 13-6-2025 పేజీలు : 08

విలేకరులు కావలెను

నేటి సత్యం పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

## కాంగ్రెస్ చెప్పిన 'మార్పు' ఇదేనా?: హరీశ్ రావు

- గ్రామ పంచాయతీలకు 16 నెలలుగా నిధులు అందడం లేదన్న హరీశ్ రావు
- నిధుల కేటాయింపుల్లో ప్రభుత్వం విఫలమయిందని మండిపాటు
- బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని వ్యాఖ్య



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత కొంతకాలంగా పంచాయతీలకు నిధులు అందడం లేదని, దీంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు. గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను ఉన్నతాధికారులకు అప్పగించేస్తున్నారని

మిగతా 2లో

## ప్రధాని పదకొండేళ్లలో వినూత్న మార్పులు:ఎంపి ఈటల రాజేందర్



**హైదరాబాద్:** ప్రధాని నరేంద్రమోదీ పదకొండేళ్ళ పాలనలో దేశానికి గొప్పమార్పులను తీసుకువచ్చిందని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ తెలిపారు. ప్రదాని మోదీ పదకొండేళ్ల పాలన పూర్తి అయిన సందర్భంగా గురువారం శామీర్‌పేట్ ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎంపి ఈటల మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ 11 ఏళ్ల పరిపాలనలో జాతీయరహదారుల నిర్మాణం, రైల్వే, కొత్త విమానాశ్రయాలు ఏర్పాట్లు, నిరుద్యోగ పరిష్కారం, రక్షణ రంగం ఉత్పత్తులు పెంచడం లాంటి ఎన్నో విప్లవాత్మకమార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రదాని నరేంద్రమోదీ అమలు కాని హామీలు ఇవ్వలేదని, మొదటి ఐదేళ్ల పాలనచూసి ఓట్లువేసి ఆశీర్వదించాలని మాత్రమే కోరారని తెలిపారు. ప్రపంచంలో ఉన్న అన్ని మిత్రదేశాలతో సత్సంబంధం నెలకొల్పడంలో, భారతదేశం యొక్క గొప్పతనాన్ని ప్రపంచనికి తెలియజేయటంలో ప్రదాని మోదీ నిర్వహించిన పాత్ర ఎంతో గొప్పదన్నారు.

# విమానంలో ఉన్న 241 మంది మృతి..!



## గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా..

**అహ్మదాబాద్ :** అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం సంభవించిన భయంకరమైన విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిపోయింది. ప్రయాణికులు, సిబ్బందితో పాటు, హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు కూడా మృతి చెందారు. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న ఘోర విమాన ప్రమాదంలో అందులో 241 మంది చనిపోయినట్లు అహ్మదాబాద్ సీపీ తెలిపారు. మృతుల్లో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రుపానీ కూడా మరణించినట్లు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రకటించారు.



విమానంలో ఉన్న 229 ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది చనిపోయినట్లు అధికారులు స్పష్టం చేశారు. విమానంలో మొత్తం 230 ప్రయాణికులు ఉండగా విశ్వస్ కుమార్ రమేష్ అనే ఒకే ఒక్క ప్రయాణికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడినట్లు అధికారులు వెల్లడించారు. విమానంలో ఉన్న వాళ్లు మాత్రమే కాకుండా.. విమానం కూసిన బిల్డింగ్‌లో మధ్యాహ్న భోజనం చేస్తున్న మెడికల్ విద్యార్థులు కూడా మృతి చెందారు. వారు ఎంత మంది చనిపోయారనే విషయం ఇంకా వెల్లడించలేదు. ఇంత ఘోర ప్రమాదంతో యావత్ దేశం ప్రస్తుతం శోకసంద్రంలో మునిగిపోయింది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం కుప్పకూలిపోయింది. లండన్‌కు వెళ్తున్న విమానం నగరంలోని మేఘాని ప్రాంతంలోని ఓ మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిపోయింది. ఆ సమయంలో

మిగతా 2లో



### చార్మినార్, ఫలక్‌నుమా వద్ద మెట్రో పనులకు బ్రేక్:

## హైకోర్టు కీలక ఆదేశాలు!


- హైదరాబాద్ మెట్రో రెండో దశ పనులకు హైకోర్టు తాత్కాలిక బ్రేక్
- చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ దగ్గర పనులు ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు
- వారసత్వ కట్టడాలకు ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ పిల్ పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ వరకు నిర్మాణ పనులు చేపట్టవద్దని స్పష్టం
- యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం

**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మెట్రో రైలు రెండో దశ పనులకు వారసత్వ కట్టడాల వద్ద అవరోధం ఎదురైంది. చారిత్రక చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి మెట్రో నిర్మాణ పనులు చేపట్టరాదని తెలంగాణ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశంపై పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశలో భాగంగా కారిడార్-6 పనులను వారసత్వ కట్టడాల పరిరక్షణకు సంబంధించి ఎలాంటి అధ్యయనం చేపట్టకుండానే ప్రారంభిస్తున్నారని యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్


మిగతా 2లో

## యూకే పర్యటనలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని యూనస్‌కు చేదు అనుభవం

- యూకే పర్యటనలో బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్‌కు నిరాశ
- బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో భేటీ అయ్యేందుకు యూనస్ చేసిన ప్రయత్నాలు విఫలం
- బ్రిటన్ రాజు మూడో చార్లెస్‌తోనూ కుదరని సమావేశం
- బంగ్లాదేశ్ నుంచి తరలించిన నిధులను వెనక్కి తెప్పించడంలో సాయం చేయాలని యూకేకు విజ్ఞప్తి



2




2లో

## హైదరాబాద్‌లో భారీ వర్షం

- హైదరాబాద్‌లో గురువారం రాత్రి భారీ వర్షం
- ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన
- లోతట్టు ప్రాంతాలు నీట మునక, రోడ్లపై వరద
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల అవస్థలు
- రాష్ట్రంలో మరో ఐదు రోజులు వర్షాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడి
- చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావం

## సుపరిపాలనలో మొదటి అడుగు... నేటి నుంచి కీలక హామీ అమలు: సీఎం చంద్రబాబు

- 67.27 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' పథకం అమలు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామన్న సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వం కన్నా 24.65 లక్షల మంది విద్యార్థులకు అదనంగా లబ్ధి
- పథకం కోసం రూ.10,091 కోట్లు, పాఠశాలల అభివృద్ధికి రూ.1,346 కోట్లు కేటాయింపు



2



## పర్యావరణ పరిరక్షణకు కొత్త పాలసీ తెచ్చాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్:** పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రి శ్రీధర్‌బాబు ) సూచించారు. భూతాపం పెరగకుండా చూడాలని అన్నారు. సిఐఐ, గ్రీన్ కో ఆధ్వర్యంలో ' గ్రీన్ కో ' సమ్మిట్ ను ప్రారంభించారు. 'గ్రీన్ కో' సమ్మిట్‌కు ముఖ్య అతిధిగా శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2025 జూన్ 12, 13 తేదీలలో హైదరాబాద్‌లో గ్రీన్ కో' సమ్మిట్ జరుగుతుందని, ఈ సమ్మిట్ సుస్థిరత, గ్రీన్ టెక్నాలజీ, బాధ్యతాయుత వ్యాపార పద్ధతులకు అంకితం చేయబడిందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు కొత్త పాలసీ తెచ్చామని అన్నారు. సాంకేతికతతో కాలుష్యాన్ని తగ్గించేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 13 జూన్ 2025

## మృతురాలికి నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు...





కొల్లాపూర్ జూన్ 12.(నేటి సత్యం ప్రతినిధి:యస్.పి.మల్లిఖార్జున సాగర్) కొల్లాపూర్ మున్సిపల్ పరిధి లోని 12 వ వార్డు నివాసి కాంగ్రెస్ పార్టీ నాయకులు బోరెల్లి మహేష్ మాతృమూర్తి బోరెల్లి ఎల్లమ్మ (70, భర్త బోరెల్లి సంగే%శీ%) గత కొంత కాలం గా అనారోగ్యం తో చికిత్స పొందుతూ బుధవారం రోజు రాత్రి కొల్లాపూర్ పట్టణం లో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి, కొల్లాపూర్ శాసనసభ్యులు జూపల్లి కృష్ణారావు గురువారం ఉదయం మృతురాలు బోరెల్లి ఎల్లమ్మ ఇంటికి వెళ్లి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపం ను ఎల్లమ్మ భర్త బోరెల్లి సంగెం, ఎల్లమ్మ కుమారుడు బోరెల్లి మహేష్ లకు వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమ నాయుడు, మేకల కిషోర్ యాదవ్, పుట్ట పాగ చిన్న రాముడు తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ కు “కట్టా” ధన్యవాదాలు...




కొల్లాపూర్, జూన్ 12 (నేటి సత్యం ప్రతినిధి)ప్రజలు , వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసిన వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకున్న కొల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ కు కొల్లాపూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. కొల్లాపూర్ మున్సిపల్ టౌన్ పాత బస్టాండ్ చౌరస్తా రామాలుం ఎదురు గా గుడిపాటి రంగయ్య షాపు ముందర మూల మలుపు లో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ పథకం మంచినీళ్ల సరపరా కోసం సీసీ రోడ్డు ను తవ్వడం చేశారు. పనులు పూర్తి అయినా తవ్విన సీసీ రోడ్డు సిమెంట్ శకలాలను అదే విధం గా రోడ్డుపై అడ్డం గా నిర్లక్ష్యం గా పడవేస్తూ ఉంచారు. దీనితో ఆ రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు పాదాచారులు ఆ రోడ్డు మీద ఉండే శకలాల మూలము గా ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను ప్రమాదాలను సామాజిక మాధ్యమాల ద్వారా కొల్లాపూర్ మునిసిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని కట్టా శ్రీనివాసులు తెలియజేశారు. దాని తో కమిషనర్ సకాలం లో స్పందించి తక్షణమే రోడ్డుపై ఉన్న సిసి రోడ్డు శేకలాలను తొలగించి రోడ్డును శుభ్రం చేయించడం జరిగిందని, అందుకు కొల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ కు కొల్లాపూర్ పట్టణ బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీనివాసులు ప్రజల తరపున వాహనదారుల తరపున గురువారం రోజు తన ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## మండలాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో మొండయ్య..



నేటి సత్యం న్యూస్: గన్నేరువరం, జూన్ 12 (ముడికే రమేష్ యాదవ్):గన్నేరువరం మండలంలోని వివిధ పాఠశాలలను ఎంఈఓ ఆఫీసు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ మొండయ్య నేడు సందర్శించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బడిబాటలో భాగంగా మెగా పీటియంలో పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థులకు కల్పించే సౌకర్యాలు గూర్చి వివరించినారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయ బృందం ఉందని విశాలమైన తరగతి గదులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన ఉంటుందని తెలుపుతూ బడివీడు పిల్లలందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరినారు తర్వాత మండల కేంద్రంలో ఉన్నటువంటి మండల విద్యాధికారి కార్యాలయాన్ని సందర్శించి పాలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. కన్నేర్వరం మండలం కేజీబీవీ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి హాలో పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినారు. దశబ్ద కాలం తర్వాత గోపాల్ పూర్ లో మూతపడిన పాఠశాలను పునః ప్రారంభించారు. తర్వాత మండలంలో ఉన్న జంగపల్లిలోని ఉన్నత పాఠశాల లో విద్యార్థుల సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలలలో మరియు గన్నేరువరం ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఇవ్వబడుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలను ఏకరూప దుస్తులను మరియు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. వీరితో పాటుగా జిల్లా జీసిడిఓ కృపారాణి మండల విద్యాధికారి శ్రీ కె రామయ్య, జంగపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ కు “కట్టా” ధన్యవాదాలు...



కొల్లాపూర్, జూన్ 12 (నేటి సత్యం ప్రతినిధి)ప్రజలు , వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసిన వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకున్న కొల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ కు కొల్లాపూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. కొల్లాపూర్ మున్సిపల్ టౌన్ పాత బస్టాండ్ చౌరస్తా రామాలయం ఎదురు గా గుడిపాటి రంగయ్య షాపు ముందర మూల మలుపు లో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ పథకం మంచినీళ్ల సరపరా కోసం సీసీ రోడ్డు ను తవ్వడం చేశారు. పనులు పూర్తి అయినా తవ్విన సీసీ రోడ్డు సిమెంట్ శకలాలను అదే విధం గా రోడ్డుపై అడ్డం గా నిర్లక్ష్యం గా పడవేస్తూ ఉంచారు. దీనితో ఆ రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు పాదాచారులు ఆ రోడ్డు మీద ఉండే శకలాల మూలము గా ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందులను ప్రమాదాలను సామాజిక మాధ్యమాల ద్వారా కొల్లాపూర్ మునిసిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని కట్టా శ్రీనివాసులు తెలియజేశారు. దాని తో కమిషనర్ సకాలం లో స్పందించి తక్షణమే రోడ్డుపై ఉన్న సిసి రోడ్డు శేకలాలను తొలగించి రోడ్డును శుభ్రం చేయించడం జరిగిందని, అందుకు కొల్లాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ కు కొల్లాపూర్ పట్టణ బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీనివాసులు ప్రజల తరపున వాహనదారుల తరపున గురువారం రోజు తన ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

## నాగర్ కర్నూల్ జిల్లా లో కొల్లాపూర్ లో అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలి....



కొల్లాపూర్, జూన్ 12 (నేటి సత్యం)నాగర్ కర్నూల్ జిల్లా లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలను, తోక పేర్లతో నడుస్తున్న పాఠశాలలను వెంటనే మూసివేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి (బి ఆర్ ఎస్ వి) విభాగం నాగర్ కర్నూలు జిల్లా నాయకుడు దారా శేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు.. ఈ మేరకు బి.ఆర్.ఎస్.వి నాయకులు గురువారం రోజు కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమ్మానియేల్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రమును అందజేశారు. ఈ సందర్భం గా బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకుడు దార శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా నాగర్ కర్నూల్ జిల్లాలో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గము( మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిథ్యం) లో కొన్ని ప్రవేట్ పాఠశాలలను, కొన్ని ప్రముఖ పాఠశాలల తోక పేర్ల తో ప్రైవేటు పాఠశాల లు ప్రభుత్వ నియమ నిబంధనల కు విరుద్ధం గా ఇష్టారాజ్యం గా ప్రీ ప్రైమరీ పేర్లతో ఆకర్షణీయమైన పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాది గా ఫీజులు వసూలు చేయడమే లక్ష్యం గా ప్రవేట్ పాఠశాలలు అక్రమాలకు పాల్పడుతున్నాయని ఆయన అన్నారు. ప్రవేట్ పాఠశాల యజమాన్యాలకు కనీస భయం లేకుండా విద్యా వ్యాపారమే లక్ష్యం గా ముందుకు సాగుతున్నారు అని అయినా ప్రభుత్వము కానీ ప్రభుత్వ అధికారులు కానీ ఏ మాత్రం పట్టించు కోవడం లేదని ధారా శేఖర్ విమర్శించారు. సీబీఎస్ఈ, కర్న్యులం, ఒలంపియాడ్, వరల్డ్, ఇంటర్నేషనల్ రకరకాల పేర్లతో పాఠశాలలకు తోకలు కలుపుకొని నియమ నిబంధనలకు విరుద్ధం గా ప్రవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నాయని , పుట్టగొడుగుల్లా నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తం గా వందలాదిగా ప్రైవేట్ పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని మరియు ఇష్టారాజ్యం గా ప్రమోషన్స్ చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తూ “విద్యా బోధన తక్కువ.. ఫీజుల వసూలు ఎక్కువ” అన్నట్లు అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లా పట్టి ఫీజుల రూపం లో రక్త మాంసాలను గుంజు వేస్తున్నాయని ధారా శేఖర్ ఆందోళన వెలి బుచ్చారు. ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలు నడుపుతూ విద్యార్థులకు సర్టిఫికెట్లు వేరే పాఠశాల నుండి ఇస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు అని ,కనీస నిబంధనలు పాటించ కుండా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారు అని, పాఠశాల భవనాలు పూర్తిస్థాయిలో కన్స్ట్రక్షన్ కాకుండా క్లాసులు ప్రారంభిస్తున్నారు అని ఆయన అన్నారు. భవన నిర్మాణాలు పూర్తి కాకుండా అట్టి భవన నిర్మాణాలలో కనీస వసతులు కల్పించకుండా ఆధార బాదర గా గుట్టు చప్పుడు కాకుండా ప్రారంభిస్తున్న ప్రైవేటు పాఠశాలల కు ఏదైనా ప్రమాదాలు జరిగినా, ప్రమాదశాత్తు విద్యార్థులకు ఏదైనా జరిగితే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎవరు సమాధానం చెప్తారు? అని శేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు.

జిల్లా విద్యాధికారులు కూడా ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్ ఇచ్చే ముందు పూర్తిస్థాయిలో పాఠశాలకు పనులు అయ్యాయా..? లేదా...? ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠశాల నిర్మాణం జరిగిందా...? పాఠశాలలో గాలి వెలుతురు సరిగా వస్తుందా...? మౌలిక వసతుల కల్పన జరిగినదా...? అనేదాన్ని చూసి గుర్తింపు ఇవ్వాలని శేఖర్ ప్రభుత్వానికి విద్యాశాఖ అధికారులకు గుర్తు చేశారు. అదే విధం గా ప్రైవేట్ పాఠశాలల్లో కార్పొరేట్ ఫీజుల వసూలు ను అరికట్టాలని, పుస్తకాల పేరిట,యూనిఫాం లో పేరిట ప్రైవేటు పాఠశాలలు చేస్తున్న విద్యా వ్యాపారాన్ని ,విద్యా వ్యాపారం లు చేసే వ్యక్తుల పైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని శేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నకు, ప్రభుత్వ అధికారులకు, విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి కొల్లాపూర్ మండల నాయకులు మహమ్మద్ సోహెల్, మాసుం బాబా,శివ, జయరాం,శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి అతల కుతలమైన భాగ్యనగరం...

**లింగంపల్లి,చందానగర్ రైల్వే బ్రిడ్జిలలో నిండిపోయిన వర్షపు నీరు...**

**ఇండ్ల పైన కూలిన చెట్లు... సెల్లార్లలోనిండిన వర్షపు నీరు...**

**లక్షల్లో నష్టం... పెండింగ్ నిర్మాణం పనులే కారణం...**

**శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి అధికారులు నిర్లక్ష్యమే ప్రజలకు శాపం....**






నేటి సత్యం. శేర్లింగంపల్లి. జూన్ 12 రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి, చందానగర్ మాదాపూర్ హైటెక్ సిటీ గచ్చిబౌలి కొండాపూర్, మెహదీపట్నం, అంబర్ పేట, ఖైరతాబాద్, పరిసర ప్రాంతాలలోని ఇండ్లలోకి వర్షపు నీరు ప్రవేశించడంతో నగర ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లింది, గురువారం ఉదయం కురిసిన భారీ వర్షానికి నగరంలోని లింగంపల్లి రైల్వే బ్రిడ్జి, చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి, చందానగర్ లోని విజేత సూపర్ మార్కెట్, సెల్లార్ లో ఉన్న జిరాక్స్ సెంటర్లలోకి వర్షపు నీరు ప్రవహించడంతో జిరాక్స్. కంప్యూటర్లు. కొరియర్ మిషన్లు. తడిసి ముద్దయ్యాయి, గత పది సంవత్సరాల నుండి శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చేయకపోవడంతో ఎక్కడి రోడ్లు అక్కడే నిలిచిపోయి వర్షపు నీరు నిండిపోయింది, స్థానిక డివిజన్ల కార్పొరేటర్లు అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులను స్వాహా చేసి పనులను పెండింగ్ పెట్టడంతో ఇలాంటి దుస్థితి ఏర్పడింది, లోతట్టు ప్రాంతాలలోని ప్రజల ఇండ్లలోకి నీరు ప్రవేశించడంతో నిత్యవసర సరుకులు తడిచి ముద్దయ్యాయి, శేర్లింగంపల్లి సమీపంలోని వరద బాధితులకు స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేదలకు ఆర్థిక సాయం చేశారు, ముఖ్యంగా రోడ్ల పైన అక్రమంగా కట్టడాలు, చేపట్టటంతో ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయి, ప్రస్తుతం చందానగర్ అండర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో నిలిచిపోయిన వర్షపు నీటిని తక్షణమే ఇంజన్ల ద్వారా తొలగించాలని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు,

## ఆటో మీటర్ చార్జీలు పెంచడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా

**- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు**



నేటి సత్యం. హైదరాబాద్. జూన్ 12 ఆటో మీటర్ చార్జీలు, రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు తోపాటు ఇతర పెండింగ్ లోఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తెలిపారు. జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా ఆటో రిక్షా పర్మిట్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వ జిఓ జారీ చేసేందుకు కృషి చేసిన కూనంనేని సాంబశివ రావు కు హైదరాబాద్, హిమాయత్ నగర్, మఖ్దూమ్ భవన్ లో గురువారం తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు ఘనంగా సన్మానించారు . ఈ సందర్బంగా జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం ఆటో డ్రైవర్లు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యలు ఆటో మీటర్ చార్జీలు పెంచడం, ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చిన రూ.12.000/- ఆర్థిక సహాయం, ఆటో రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఓలా, ఊబర్, రాపిడోల నుండి డ్రైవర్లను రక్షించడానికి ప్రభుత్వమే ఒక యాప్‌ను రూపొందించడం వంటివి తక్షణమే పరిష్కరించడానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి తో చేర్చించి పరిష్కారానికి కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ నేతలు సిహెచ్. జంగయ్య, ఎండి.ఒమర్ ఖాన్, ఎస్కె. లతీఫ్, ఏం.శ్రీనివాస్ (ఎఐటియుసి), వి.ప్రవీణ్, లింగం (టియుసిఐ), వి.మారయ్య, మహేష్ (బిఆర్టియు,) పి.శ్రీకాంత్, అజయ్‌బాబు (సిఐటియు), పి. యాదగిరి (టీఎస్టీయూసీ) తదితరులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 13 జూన్ 2025

# విద్యార్థుల పై పూలు చల్లుతూ..బడి లోకి ఆహ్వానించిన ఉపాధ్యాయులు...





**కొల్లాపూర్ జూన్ 12 (నేటి సత్యం ప్రతినిధి:** యస్.పి.మల్లిఖార్జున సాగర్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గాచేపట్టిన బడిబాట కార్యక్రమం లో భాగం గా గురువారం పునర్ ప్రారంభమైన పాఠశాలకు హాజరవుతున్న విద్యార్థులపై పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పూలుదల్లుతూ విద్యార్థులకు ఘనమైన స్వాగతం పలుకుతూ పాఠశాలలోకి ఆహ్వానించారు. పాఠశాలల పునర్ ప్రారంభ సందర్భంగా గురువారం రోజు కొల్లాపూర్ మండలం సింగోటం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనీ ఉపాధ్యాయులు పాఠశాల భవనమును అందంగా అలంకరించారు. పాఠశాలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఆవరణలో పూలు పరుస్తూ పూల బాటలో విద్యార్థులను విద్యార్థులను నడిపిస్తూ వారిపై పూలు చల్లుతూ పాఠశాలలోకి ఆహ్వానించారు. ఆనందం తో విద్యాసంవత్సర మొదటిరోజు విద్యార్థులు ఉత్సాహం గా పాఠశాలలోకి ప్రవేశించారు.

పాఠశాలల పున ప్రారంభం విద్యార్థుల కు ఉపాధ్యాయులు చేసిన ఆహ్వాన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కొల్లాపూర్ మండల విద్యాధికారి ఇమ్మానుయేల్ మాట్లాడుతూకొత్త సంప్రదాయం తో విద్యార్థుల మనసుకు దగ్గరయ్యేలా స్వాగతం ఏర్పాటుచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ విద్యా సంవత్సరం లో విద్యాప్రమాణాలు సాధించి మంచి ప్రగతి తో విద్యార్థులు ముందుకెళ్ళాలనీ విద్యార్థుల కు ఆశ్వీరాద స్వాగతం పలుకుతూ నిత్యమూ నూతన కార్యక్రమాలతో ముందుకులుతూ విద్యార్థులకు ఆదర్శం గా ఉంటూ విద్యార్థులకు విద్యా బోధన చేస్తూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతున్న సింగోటం చిన్నబడి ఉపాధ్యాయులను విద్యాధికారి ఇమ్మానియేల్ అభినందిస్తూ సింగోటం గ్రామ ప్రాథమిక పాఠశాల అందరి బడిగా మారిందన్నారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భృంగి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ శుభారంభం అనేది మానసిక సంసిద్ధత తో విద్యాసంవత్సరాన్ని భవ్యం గా కొనసాగించుటకు స్థైర్యాన్ని ఇస్తుందనీ, అలాగే పిల్లల్లో బడి పట్ల ఇష్టత ఏర్పరుస్తుందనీ, అందుకే విద్యాభిమానులు, తల్లితండ్రులు అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి తత్వం, సమైక్య బాధ్యత తో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామని అన్నారు. విద్యార్థులకు స్వాగత, పాఠశాల పునర్ ప్రారంభ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద్, ఉపాధ్యాయులు శ్రావ్యగీత, సతీష్, రాజేశ్వరి ఏ ఏ పి సి చైర్పర్శన్ రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్ లు, విద్యార్థులు,వారి తల్లితండ్రులు, సింగోటం గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# తొలిరోజు పాఠశాలలకు 100%ఉపాధ్యాయులు 40% శాతం విద్యార్థులు హాజరయ్యారు.







**కొల్లాపూర్, జూన్ 12 (నేటి సత్యం ప్రతినిధి..యస్.పి.మల్లిఖార్జున సాగర్ ).**నాగర్ కర్నూల్ జిల్లా లో పండగ వాతావరణం లో గురువారం రోజు ఎర్ర తివాచీ లు పరిచి విద్యార్థులపై పూలు చల్లుతూ ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్యార్థి లను ఉపాధ్యాయులు ఆహ్వానించగా పాఠశాలలు పునర్ ప్రారంభం అయినవి. పాఠశాలలు పునర్ ప్రారంభం అయిన తొలి రోజు 100% ఉపాధ్యాయులు, హాజరు 40% విద్యార్థులు పాఠశాలలకు హాజరైనట్లు నాగర్ కర్నూల్ జిల్లా డీఈఓ రమేష్ కుమార్ తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృత నిశ్చయము తో అంకితభావం తో విధులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు డిఇఓ పిలుపునిచ్చారు. అలాగే ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను విద్యార్థులు బాగా ఆకలింపు చేసుకొనీ విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతం గా రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ఆకాంక్షించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగం గా గురువారం పాఠశాలల పునః ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తం గా ఘనం గా పండగ వాతావరణం లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహించారని, విద్యార్థులను పాఠశాలల్లోకి పూలతో స్వాగతం పలికి ఆహ్వానించారని డిఇఓ తెలియజేసారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తం గా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు,125 ప్రాథమికోన్నత పాఠశాలలు,130 ఉన్నత పాఠశాలలు, 20 కేజీబీవీలు, రెండు మోడల్స్ స్కూల్, ఒక అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, వివిధ గురుకుల పాఠశాలలు గురువారం పునః ప్రారంభమయ్యాయని ఆయన తెలియజేశారు.. పాఠశాలలు పునర్ ప్రారంభమైన తొలి రోజు కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఇతర శాఖల అధికారులు విద్యాశాఖ అధికారులు పాల్గొని పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు ఏకరూప దుస్తులను పాఠ్యపుస్తకాలను ఉచితం గా పంపిణీ చేశారు.

# బాలల హక్కులు కాపాడాలి

### భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు... బడిలో

### బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

### బాలసంఘం, ఏఐవైఎఫ్




**హైదరాబాద్. నేటి సత్యం. జూన్ 12** బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మరియు బాలసంఘం కన్వీనర్ షేక్ మహమూద్ లు తెలిపారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని బాలసంఘం మరియు ఏఐవైఎఫ్ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం - భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు బడిలో అనే నినాదంతో చిన్నారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లిఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర.....బాలసంఘం కన్వీనర్ షేక్ మహమూద్ లి లు మాట్లాడుతూ మన దేశంలో 14 సంవత్సరాలు లోపు బాల బాలికలతో ఎలాంటి పనులు చేయకూడదని బాల కార్మిక వ్యతిరేక చట్టాన్ని 1986లో దేశంలో తీసుకురావడం జరిగిందన్నారు. వారిని నిర్బంధంగా బడిలో చేర్పించాలని.. నిర్బంధ విద్య ప్రవేశపెట్టడం, బాలల పోషణకు, వారి మానసిక, శారీరక పెరుగుదలకు ఉపయోగపడే ఆహారాన్ని అందించడం లాంటి చర్యలు చేపట్టడం, వారు చేస్తున్న సంస్థల్లో యజమానుల నుండి పెనాల్టీ రూపంలో వసూలు చేసి బాల కార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుటకు అందించాలని చట్టంలో పేర్కొనటం జరిగిందన్నారు. రెవెన్యూ, కార్మిక శాఖలు పర్యవేక్షిస్తూ బాల కార్మిక కుటుంబాలలో అవేర్నెస్ తీసుకొస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని వారు అన్నారు. బాలలకు జీవించే హక్కు, విద్యాహక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపై హక్కులు ఉన్నాయని అన్నారు. సామాజిక పరిస్థితులపై మాతృమూర్తులు అవగాహన పెంపొందించుకుని బిడ్డలను సరైన రీతిలో పెంచినప్పుడే శక్తివంతులైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఏ సమాజమైతే మానవ హక్కుల్లో భాగంగా బాలల హక్కులకు భద్రత కల్పిస్తుందో ఆ సమాజమే ఉన్నత సమాజమని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ మండల విద్యాశాకాదికారి సుమన్ మాట్లాడుతూ బాల కార్మికులు పేదరికం వల్ల పిల్లలు తమ మనుగడ కోసమే కాకుండా తమ కుటుంబ అవసరాల కోసం పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు మూల్యంగా వారి శారీరక, మానసిక పెరుగుదల సక్రమంగా ఉండదన్నారు. వారిలో సహజంగా ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాలు నశిస్తాయని. తల్లితండ్రులు యజమానుల దగ్గర తీసుకున్న అప్పు కోసం పిల్లలని తాకట్టు పెట్టుట వలన వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. అదేవిధంగా పెద్దలు చేయాల్సిన పనుల్లో పిల్లలకు తక్కువ వేతనం వెచ్చించి పని చేయించుకోవచ్చని వారిని నియమించుకుంటారని, పిల్లలను పనిలో పెట్టుకోవడాన్ని సమాజం వ్యతిరేకించిన నాడే దీనికి పరిష్కార మార్గం దొరుకుతుందని వారు అన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పౌరులంతా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, కిషోర్... ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీఖాన్, సాయి భగత్, వంశీ, భరత్. పాల్గొన్నారు.




# పాఠ్యపుస్తకాల పంపిణీ

**నేటి సత్యం. తుర్కయంజాల్. జూన్ 12** తుర్కయంజాల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తుల ను తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు.( మాజీ సర్పంచ్). కౌన్సిలర్,కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ప్రభుత్వం ఉన్నత విద్యను అందిస్తుందని, మున్సిపాలిటీలోని పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించలని కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీచర్స్ పాల్గొన్నారు.

# చాకలివానిపల్లి లో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు...




**నేటి సత్యం న్యూస్: గన్నేరువరం, జూన్ 12 (ముడికే రమేష్ యాదవ్):** గన్నేరువరం మండలం చాకలివాని పల్లె గ్రామంలో గురువారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరూ తలపై బోనాలు మోస్తూ డప్పు చప్పుళ్ల నడుమ శివ సత్తుల పూనకాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకొని బోనాలలో తెచ్చిన పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో గ్రామంలో పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్టు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉల్లాసము గా, ఉత్సాహం గా బడి లోకి ప్రవేశించిన విద్యార్థినీ విద్యార్థులు..




**కొల్లాపూర్, జూన్ 12 (నేటి సత్యం ప్రతినిధి)**కొల్లాపూర్ పట్టణంలోని వివిధ పాఠశాలలలోకి విద్యార్థినీ విద్యార్థులు గురువారం రోజు ఉల్లాసం గా ఉత్సాహం గా ఉపాధ్యాయుల ఆహ్వానాల మధ్యన పాఠశాలల పునః ప్రారంభం మొదటి రోజు పాఠశాలలోకి ప్రవేశించారు. కొల్లాపూర్ పట్టణంలోని వరిదేల జమీన్ గడ్డ ఎంపీపీ ఎస్ పాఠశాల కొల్లాపూర్ నందు పాఠశాలల పునః ప్రారంభం గురువారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పావతి, ఉపాధ్యాయురాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొని పిల్లలపై పూలు చల్లి విద్యార్థినీ విద్యార్థులను పాఠశాలల్లోకి ఆహ్వానిస్తూ ఘనం గా స్వాగతం పలికారు. పాఠశాలల పునర్ ప్రారంభం రోజున నే పాఠశాలలో పేరెంట్స్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు. పేరెంట్స్ మీటింగ్ తర్వాత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కొత్త పాఠ్య పుస్తకాలు కొత్త డ్రెస్సులు ప్రధానోపాధ్యాయురాలు పుష్పావతి, ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు కలిసి పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రధానోపాధ్యాయురాలు పుష్పావతి పేరెంట్స్ కమిటీ సమావేశం లో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ నాయకులు ఎం.డి. యూసుఫ్, అనిత రేణుక విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ బాలికొన్నత పాఠశాల ను పాఠశాలల పూర్ణ ప్రారంభ సందర్భంగా ఉపాధ్యాయులు మామిడి తోరణాలు కట్టి పూలతో అందంగా అలంకరించి విద్యార్థినీలకు స్వాగతం పలికారు. పాఠశాలల పునర్ ప్రారంభం రోజున విద్యార్థినీలు చురుగ్గా ఆనందం గా ఉల్లాసం గా పాఠశాలలోకి ప్రవేశించారు.

# పర్యాటక అభివృద్ధికి 5 ఎకరాల స్థలాన్ని అప్పగించిన కొల్లాపూర్ తహసీల్దార్..




**కొల్లాపూర్, జూన్ 12 (నేటి సత్యం ప్రతినిధి: ఎస్.పి.మల్లిఖార్జున సాగర్)**పర్యాటక రంగ అభివృద్ధి కొరకు కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామం లో కృష్ణా నది ఐ ల్యాండ్ లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమి నీ కొల్లాపూర్ మండల తహసీల్దార్ విష్ణు వర్ధన్ రావు గురువారం పర్యాటక శాఖ కు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువరించారు. పర్యాటక శాఖ తరపున నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి తడకల నరసింహ 5 ఎకరాల ప్రభుత్వ భూమి మంజూరు పత్రాలను తహసిల్దార్ నుండి స్వీకరించారు. ఈ సందర్భం గా నాగర్ కర్నూలు జిల్లా పర్యాటకశాఖ అభివృద్ధి అధికారి తడకల నరసింహ మాట్లాడుతూ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కృషి తో అమరగిరి ప్రాంతం పర్యాటక క్షేత్రం గా మారబోతోంది అని అన్నారు.

# భూసమస్యలపై భూ భారతి కి దరఖాస్తుల వెల్లువ



**నర్సింహులపేట నేటి సత్యం న్యూస్ జూన్ 12 మండల ప్రతినిధి కొమిరి యాకయ్య** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం రాష్ట్రవ్యాప్తంగా జూన్ మూడో తారీకు నుండి భూ సమస్యలపై రైతుల నుండి గ్రామ సభల ద్వారా అర్జీలను స్వీకరిస్తుంది, నర్సింహులపేటమండలం లో జూన్ 12 చివరి తేదీ కాగా మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో "భూభారతి"చట్టం కార్యక్రమంలో భాగంగా రైతుల నుండి భూసమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్న తహశీల్దార్ రమేష్ బాబు,ఆర్ఐ అఖిల్, రైతులు చలమల్ల బిక్షపతి, బండి రమేష్, సమ్మెట శేఖర్, చెన్నూరి నర్సిం హారెడ్డి, తదితరులు ఉన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 13 జూన్ 2025

# కాళేశ్వరంపై పచ్చి అబద్ధాలు మాట్లాడిన మాజీ సీఎం కేసీఆర్

### విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు




**నేటి సత్యం. హైదరాబాద్. జూన్ 12** నేడు మహబూబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం వీరభవన్ లో సిపిఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ నిన్న కాళేశ్వరం పై కమిషన్ ముందు హాజరైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడాడన్నారు అప్పుడు ఏమో నేనే ఇంజనీర్ నేనే మేస్త్రి నేనే అన్ని అని చెప్పుకున్న మాజీ ముఖ్యమంత్రి నేడు అరెస్టు అవుతానని భయంతో నాకు ఏమీ సంబంధం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు
కాళేశ్వరం పై నాడు కెసిఆర్ కుటుంబం లక్ష కోట్లు దోచుకున్నారన్నారు నాడు కెసిఆర్ ఈటెల రాజేందర్ హరీష్ రావు లే కాళేశ్వరం కూలడానికి ప్రధాన కారణం అన్నారు ఒకే విధంగా ఈటెల రాజేందర్ హరీష్ రావు నేడు కేసీఆర్ పచ్చి అబద్ధాలు కాళేశ్వరం కమిషన్ ముందు మాట్లాడుతున్నారన్నారు తెలంగాణకు కేసిఆర్ ఒరగబెట్టింది ఏమీ అన్నారు బస్ విద్యార్థులకు బస్సు పాస్ చార్జీల పెంపు వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు మరియు రాష్ట్రంలో కార్పొరేట్ పాఠశాలలు దోచుకుంటున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికైనా ప్రత్యేకంగా విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేసి ఈ ఫీజుల నియంత్రణ చట్టం తేవాలన్నారు ప్రభుత్వం దగ్గర 25% ఫ్రీగా చదువుపిస్తామని అనుమతి తీసుకొని కార్పొరేట్ పాఠశాలలు దానిని తుంగలో తొక్కి వందలాది కోట్ల రూపాయలు దోచుకు తింటున్నారన్నారు ఫీజుల నియంత్రణ చట్టం సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి మాట్లాడుతూ సిపిఐ మూడవ జిల్లా మహాసభలు జూలై 5 6న కొరివి మండల కేంద్రంలో జరుగుతున్నాయని వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు మొదటి రోజు 5000 మందితో భారీ బహిరంగ సభ కార్యక్రమం ఉంటుందని ఈ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ప్యానల్ స్పీకర్ పూనందేని సాంబశివరావు గారు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు గారు హాజరవుతారు అన్నారు రెండో రోజు జరిగే ప్రతినిధుల సభకు రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ హాజరవుతున్నారు అన్నారు వేలాదిమందిగా పాల్గొని జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు బి. అజయ్ సారధి రెడ్డి నల్లు సుధాకర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పెరుగు కుమార్ రేసపల్లి నవీన్ కట్లోజు పాండురంగ చారి చింతకుంట్ల వెంకన్న వరిపల్లి వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి నెల్లూరు నాగేశ్వరరావు పాల్గొన్నారు

## జులై 6న సే లింగంపల్లి సిపిఐ నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయాలి పాలమాకుల జంగన్న పిలుపు



**శేర్లింగంపల్లి. నేటి సత్యం. జూన్ 12**సిపిఐ శేరీలింగంపల్లి నియోజకవర్గ కార్యవర్గ మరియు శాఖ కార్యదర్శిల సమావేశం సిపిఐ మండల ఆఫీస్ ఇజ్జత్ నగర్ లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగన్న గారు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు గారు హాజరై మాట్లాడడం జరిగింది జులై 6న జరగబోయే మండల మహాసభను విజయవంతం చేయాలని పార్టీ తీసుకునే భవిష్యత్తు కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలు సమావేశం కావాలని ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి టి రామకృష్ణ గారు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చంద్ర యాదవ్ కూనా సుధాకర్ ఏఐటీయూసీ శ్రీరీ లింగంపల్లి మండల అధ్యక్షులు తుపాకుల రాములుగారు నాయకులు ఖాసీం పరమేశ్ నారాయణ తేజ రాములు, కొండలు, చంద్రమ్మ తద్రతలు పాల్గొన్నారు

## గ్రామ గ్రామాన జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించండి.

### ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి మహబూబాబాద్ జిల్లా కో ఇంచార్జ్ ఇసినేపల్లి అశోక్ మాదిగలి



**నర్సింహులపేట.. నేటి సత్యం న్యూస్ జూన్ 12 మండల ప్రతినిధి కొమిరే యాకయ్య** మండలకేంద్రంలో యం. ఆర్. పి. ఎస్, యం. ఎస్. పి, అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం స్దానిక సవరూ లచ్చుమ్మగుడి దగ్గర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మందుల పరుశరాములుమాదిగ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్. ఎం. ఎస్. పి అనుబంధ సంఘాల మహబూబాబాద్ జిల్లా కో ఇంచార్జ్ ఇసినేపల్లి అశోక్ మాదిగ హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన జులై 7న గ్రామ కమిటీలు ఎమ్మార్పీఎస్ గద్దెలు నిర్మించి అంగరంగ వైభవంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలియజేశారు. మహబూబాబాద్ జిల్లా అంతటా ఎమ్మార్పీఎస్ నూతన దిమ్మల నిర్మాణం చేసుకోవాలని పిలుపునివడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ ఎమ్మెస్. పి, మండల అధ్యక్షులు దురు శ్రీపాలు మాదిగకోమిరే. ఉపేందర్ మాదిగదురు. రమేష్ మాదిగ బోరింగ్ నర్సయ్య మాదిగదురు.బాబు మాదిగ దురు. మధు మాదిగ దురు. శివకృష్ణ మాదిగ దురు.వెంకటమ్మదురు. రాములమ్మ ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్ర నగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి




**మన్సూరాబాద్ : నేటి సత్యం ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** మన్సూరాబాద్ డివిజన్ ఇంద్ర నగర్ కాలనీలో మరయు బీసీ కాలనీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి %+ఎవీజ% డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి చిన్నారులతో ఒకే పంక్తిలో కూర్చొని భోజనం చేసి పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పుస్తకాలు మరియు స్కూల్ యూనిఫామ్ దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ....బడిబాట కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్క విద్యార్థికి ఓ మంచి సందేశాన్ని అందించడం ద్వారా విద్యార్థుల్లో సంతోషం,ఉత్సాహం కనిపించిందని అన్నారు.మన భవిష్యత్తు ఈ చిన్నారుల చేతుల్లో ఉంది. బడిబాట వంటి కార్యక్రమాలు విద్యార్థులపై, తల్లిదండ్రులపై అవగాహన కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు, పోషకాహార భోజనం లభించాలన్నదే కేంద్రం మరయు ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. నేను కూడా ఒక విద్యార్థి నుంచే ఎదిగినవాడిని. అందుకే పిల్లల మధ్య ఉండటం,వారి సమస్యలు వినటం, వారికి ధైర్యం చెప్పటం నాకు ఎంతో గర్వకారణంగా అనిపించిందని అన్నారు. అదేవిధంగా పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని. చిన్న చిన్న పిల్లలు భయపడకుండా, ఆత్మవిశ్వాసంతో బడికి రావాలి. వారి అవసరాలు, అభిప్రాయాలు వినే బాధ్యత మన ప్రజాప్రతినిధులదే అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యా రంగం పట్ల నా నిబద్ధతను పునరుద్ఘాటించుకున్నాను అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మిడ్ డే మిల్ వర్కర్లు, తల్లిదండ్రులు మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం భరోసా ముస్లిం మైనార్టి లకు కుట్టు మిషన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..





### రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేద్ ఉల్లా కొత్వాల్

**రంగారెడ్డి జూన్ 12 నేటి సత్యం న్యూస్ ప్రతినిధి.** ఆమనగల్, తలకొండపల్లి, కడ్తాల , మాడుగుల్, మండలాలకు చెందిన167 మంది ముస్లింలకు ఇంద్రమ్మ మైనార్టీ మహిళా శక్తి పథకం మైనార్టీలకు, కుట్టు మిషన్ల పంపిణీ, 46 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఈరోజు ఆమనగల్ కళ్యాణి గార్డెన్ లో నిర్వహించిన కార్యక్రమంలో కుట్టు మిషన్లు పంపిణీ చేసిన స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణ్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేద్ ఉల్ల కోత్వాల్ ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ మైనార్టీల ఉన్నత చదువు కోసం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా స్కాలర్షిప్ లు ఇవ్వడంతో పాటు విదేశాలలో ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిల్ శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యట గీతా నరసింహ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆమనగల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్, తల కొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి, మాడుగుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కిషన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వివిధ మండలాల ముఖ్య నాయకులు, లబ్ధిదారులు అధికారులు పాల్గొన్నారు.

# హక్కుల రక్షణ కోసం ప్రజా ఉద్యమాల నిర్మాణమే - అమరజీవి కామ్రేడ్ ఓంకార్ గారికి అర్పించే నిజమైన నివాళులు

### అమరజీవి కామ్రేడ్ ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాలు సందర్భంగా రౌండ్ టేబుల్ లో వక్తలు




**నేటి సత్యం. శేర్లింగంపల్లి. జూన్ 12** యంసిపిఐ (యు) వ్యవస్థాపక నేత అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాలు సందర్భంగా జూన్ 12 వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్ లో మధ్యాహ్నం 2 గం ల నుంచి “ పౌరహక్కుల పరిరక్షణ - ఓంకార్ గారి పాత్ర అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అధ్యక్షతన జరిగింది.

ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో నెలకొన్న ఆర్థిక సామాజిక పరిస్థితులకు పరిష్కారం కావాలని కానీ 78 సంవత్సరాలు అవుతున్న స్వాతంత్ర్య దేశంలో పౌర హక్కుల లకు రక్షణ లేదు అని అన్నారు.

ప్రశ్నించే స్వేచ్ఛ పౌరులకు లేకుండా పోయింది అని భారత రాజ్యాంగం లోని ఆర్టికల్స్ 14 నుంచి 18, 19 నుంచి 22, మరియు 23 నుంచి 24 లలో పొందు పరిచిన బడిన ఆరు ప్రాథమిక హక్కులు సమానత్వ హక్కు, స్వేచ్ఛ హక్కు, దోపిడీ కి వ్యతిరేకంగా హక్కు మత స్వేచ్ఛ హక్కు సాంస్కృతిక మరియు విద్యా హక్కులు భారతీయులు అందరూ భారత పౌరులు అందరూ శాంతియుతంగా తమ జీవితాలను గడపగలిగె స్వేచ్ఛ లకు హామీ ఇచ్చాయి. కానీ గత 75 సంవత్సరాల పాలక వర్గాల రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక, పౌరహక్కుల,భావ ప్రకటన స్వేచ్ఛను లౌకిక వాదాన్ని కాల రాసినారు.చట్ట సవరణలతో,నల్ల చట్టాలతో ఇంకా కాల రాయడం పౌర హక్కుల హరింపే అని దీనికి వ్యతిరేకంగా పోరాట యోధుడు గా, శాసనసభ సభ్యులు గా కామ్రేడ్ ఓంకార్ గారు ఎక్కడ ప్రజా సమస్యలు ఉంటే అక్కడ ఆ సమస్యల పరిష్కారానికి పోరాడటమే హక్కుల పరిరక్షణ కు ఓంకార్ గారి కృషి గొప్పది అని అన్నారు. కామ్రేడ్ ఓంకార్ గారు పౌరహక్కుల రక్షణలో బాగంగా ప్రభుత్వ హింసను, ప్రైవేటు హింసను, హక్కుల హరణ ను చేసె శక్తులకు వ్యతిరేకంగా రాజి లేని పోరాటం చేశారు. అందులో బాగంగా నే ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా, రాం నర్సయ్య ఎన్కౌంటర్ కు వ్యతిరేకంగా భార్గవ కమీషన్ వేసి దోషులను నిలబెట్టిన చరిత్ర ఓంకార్ గారిది అని అన్నారు. ఈ సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ( టి యస్ డి యప్) రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి గారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ పెరుగుతున్న ఫాసిస్టు పాలనా లక్షణాలు, మహిళా, రైతు, కార్మిక, విద్యార్థి,యువజన, కవులు, కళాకారులు, రచయితలు, స్వేచ్ఛగా తమ హక్కులను ఉపయోగించు కోవడం సాద్యం కానీ నియంతృత్వ పాలనా పద్ధతులను దేశం అనుభవిస్తున్న తీరు పై యావత్ సమాజం ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి అబ్బాస్, సిపిఐ (యం యల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జేవి చలపతిరావు, సిపిఐ యం యల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అన్న, లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, యం యల్ పి ఐ రెడ్ ఫ్లాగ్ రాష్ట్ర కార్యదర్శి దొంతి రాజేష్ గారు, బి యల్ యఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ గారు, ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి గారు మాట్లాడుతూ సరైన సమయంలో పౌరహక్కుల పరిరక్షణ - ఓంకార్ గారి పాత్ర అంశంతో జరుపడం ఓంకార్ గారు అసెంబ్లీ ని, బయట పౌర హక్కుల రక్షణ కోసం చేసిన పోరాటాలు నేడు తీసుకుని ప్రజల్లో కి వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్య, గోనె కుమార స్వామి, ఏ హంస రెడ్డి, వి తుకారాం నాయక్, పెద్దారపు రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, మా సావిత్రి, కన్నం వెంకన్న, గుండెబోయిన చంద్రయ్య, తుడుం అనిల్ కుమార్, నర ప్రతాప్,గడ్డం నాగార్జున, కంచె వెంకన్న, మేక మోహన్ రావు,ఈ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 13 జూన్ 2025

# ఈ ఫుడ్స్ మీ శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ మంచులా కరిగిస్తాయి..

నేటి జీవనశైలి, తప్పుడు ఆహారం మన ఆరోగ్యంపై చాలా ప్రభావం చూపుతున్నాయి. అధిక కొలెస్ట్రాల్ అనేది చాలా మందిని వేధిస్తున్న సమస్య. జంక్ ఫుడ్ తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ తోపాటు పలు అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. ముఖ్యంగా అనారోగ్యకరమైన ఆహారం గుండె ఆరోగ్యాన్ని మరింత దెబ్బతీస్తుంది. ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని అలవాటు చేసుకోవడం తప్పనిసరని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కన్సల్టెంట్ పోషకాహార నిపుణుడు రూపాలి దత్తా, "అధిక కొలెస్ట్రాల్‌ను నివారించడానికి మంచి ఆహారం, క్రమమైన వ్యాయామం, శరీర బరువు, ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకమని తెలిపారు. , కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించగల ఐదు ఆకర్షణీయమైన ఆహారాల కలయిక గురించి పేర్కొన్నారు.అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు, ముఖ్యంగా పెరిగిన %ాణూ% లేదా "చెడు" కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యానికి ముప్పును కలిగిస్తాయి. హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే అవకాశాలను గణనీయంగా పెంచుతాయి. %ాణూ% కొలెస్ట్రాల్ ధమనులలో పేరుకుపోతుంది, రక్త నాళాలను ఇరుకైన, గట్టిపడే ఫలకాలను ఏర్పరుస్తుంది. కాలక్రమేణా, ఇది గుండెపోటులు, స్ట్రోకులు మరియు కొరోనరీ ఆర్టరీ వ్యాధి వంటి వివిధ హృదయనాళ పరిస్థితులకు దారితీస్తుందని తెలిపారు. శరీరంలో నుంచి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించుకునేందు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

ఇవి కూడా చదవండి

కొలెస్ట్రాల్‌ను "మంచి" కొలెస్ట్రాల్‌గా పరిగణిస్తారు, ఎందుకంటే ఇది రక్తప్రవాహం నుండి అదనపు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. మరోవైపు, ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను "చెడు" కొలెస్ట్రాల్ అని పిలుస్తారు, ఎందుకంటే అధిక స్థాయిలు ధమనులలో ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి.

ఆరోగ్యకరమైన ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను ఎలా తగ్గించడంలో సహాయపడుతుంది?

తక్కువ సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్, ఫైబర్ అధికంగా ఉండే, గుండె-ఆరోగ్యకరమైన పోషకాలను కలిగి ఉన్న ఆహారాలను చేర్చడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇటువంటి ఆహారాలు %ాణూ% కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాదు మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి ఉత్తమ ఆహారాలు ఇవే:



1. బ్రౌన్ రైస్‌తో పప్పు తినండి:

అన్నం, పప్పు ఈ కాంబినేషన్ ను భారతీయులు చాలా ఇష్టపడుతారు. చాలా మంది ఈ కలయికలో వైట్ రైస్‌ను ఎంచుకున్నప్పటికీ, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలతో బాధపడుతున్న వ్యక్తులు వైట్ రైస్ కు బదులు బ్రౌన్ రైస్ ఎంచుకోవాలి. బ్రౌన్ రైస్‌లో ఉండే నూనె చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

2. పెరుగు, బాదం:

పెరుగు, బాదం రెండూ కూడా పోషక శక్తి కేంద్రాలు. సాధారణంగా వీటిని విడిగా తింటుంటాం. అయినప్పటికీ ఈ రెండు కలిపి తింటే అవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. బాదంపప్పులో సంతృప్త కొవ్వు ఆమ్లాలు తక్కువగా ఉంటాయి, అయితే పెరుగులో ప్రోబయోటిక్‌లు ఉన్నాయి, ఈ కలయిక కొలెస్ట్రాల్ నిర్వహణలో అద్భుతంగా పనిచేస్తాయి. సంతృప్తికరమైన, పోషకమైన ఆహారం కోసం ప్రతిరోజూ పెరుగుతోపాటు బాదం తినండి.

3. వెల్లుల్లి, ఉల్లిపాయ:

వెల్లుల్లి, ఉల్లిపాయిలు భారతీయ వంటకాలకు మరింత రుచిని జోడించడమే కాకుండా అధిక కొలెస్ట్రాల్‌ను నివారించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వెల్లుల్లిలో అల్లిసిన్ ఉంటుంది, ఇది కొలెస్ట్రాల్-తగ్గించే లక్షణాలకు ప్రసిద్ధి. ఈ రెండూ కూడా చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో కీలకం పనిచేస్తాయి.

4. గ్రీన్ టీ, నిమ్మరసం

గ్రీన్ టీ, బరువు తగ్గించే ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. యాంటీఆక్సిడెంట్లతో నిండిన గ్రీన్ టీ కొలెస్ట్రాల్-తగ్గించే గుణాలను కలిగి ఉంది. గ్రీన్ టీలో నిమ్మరసం కొన్ని చుక్కలను కలపండి. నిమ్మరసంలో ఉండే ఫ్లేవనాయిడ్లు దాని కొలెస్ట్రాల్-నియంత్రణ సామర్థ్యాన్ని మరింతగా పెంచుతాయి. ఈ రిఫ్రెష్ టీని వేడిగా లేదా చల్లగా తాగండి.

5. పసుపు, నల్ల మిరియాలు:

పురాతన భారతీయ వంటగది ప్రధానమైన పసుపు , కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడే శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంది. కొలెస్ట్రాల్-చికిత్స సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందిన పైపెరిన్ అనే సమ్మేళనాన్ని కలిగి ఉన్న నల్ల మిరియాలు, కొలెస్ట్రాల్-తగ్గించే ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా సూప్ లలో చేర్చుకున్నట్లయితే చెడు కొలెస్ట్రాల్ కరిగిపోతుంది.ఈ ఫుడ్ కాంబినేషన్‌లను మీ డైట్‌లో చేర్చుకోవడం ద్వారా, కొలెస్ట్రాల్ స్థాయిలను సమర్థవంతంగా తగ్గించుకోవచ్చు

## మహిళలకు జింక్ ఎందుకు ముఖ్యం అది లేకపోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?




స్త్రీ శరీరం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. ఇది యుక్తవయస్సు నుండి గర్భం, తల్లిపాలు, రుతువిరతి వరకు అనేక మార్పులకు లోనవుతుంది. శరీరానికి ఐరన్, కాల్షియం ఎంత అవసరమో, జింక్ ఉనికి కూడా అంతే ముఖ్యం. మన శరీరంలో పోషకాలు ఉండటం మంచి ఆరోగ్యానికి చాలా ముఖ్యం. జింక్ మన ఆరోగ్యానికి అవసరమైన ఖనిజాలలో ఒకటి. దాని లోపం అనేక సమస్యలను కలిగిస్తుంది.

జింక్ చర్మ ఆరోగ్యానికి మంచిది:

జింక్ యాంటీ బాక్టీరియల్ సామర్థ్యాల వల్ల మొటిమలు, తామర, ఇతర చర్మ సమస్యలను నివారించవచ్చు. ఇది ఆరోగ్యకరమైన చర్మాన్ని కలిగి ఉండటానికి, వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి, కొల్లాజెన్ ఏర్పడటానికి ప్రేరేపిస్తుంది.

స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ అభివృద్ధి, పనితీరు జింక్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, టెస్టోస్టెరాన్ శరీరం సంశ్లేషణకు కూడా బాధ్యత వహిస్తుంది. లైంగిక అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన హార్మోన్లు, సంతానోత్పత్తికి జింక్ చాలా అవసరం.

జింక్ మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది:

మెదడు అభివృద్ధికి, పనితీరుకు జింక్ చాలా అవసరం. ఇది న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితిని నియంత్రించడానికి, నరాల ప్రేరణల ప్రసారానికి చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది.

గుండె ,ఎముకల ఆరోగ్యాని మంచిది:

జింక్ వల్ల గుండె ఆరోగ్యం ప్రభావితమవుతుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. బలమైన రక్త నాళాలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఎముకలను రూపొందించడానికి జింక్ కీలకమైన ఖనిజం. ఇది ఎముక పగుళ్లు,బోలు ఎముకల వ్యాధి వంటి వ్యాధులను నివారిస్తుంది.

గాయం నయం చేయడానికి:

శరీరంలో జింక్ లోపిస్తే గాయాలు త్వరగా మానవు. జింక్ కొల్లాజెన్ సంశ్లేషణలో సహాయపడుతుంది, ఇది గాయం నయం చేయడానికి అవసరమైన ప్రోటీన్‌గా పరిగణించబడుతుంది. జింక్ దెబ్బతిన్న చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఇది రుచి, వాసన సామర్థ్యాన్ని పదునుపెడుతుంది.

థైరాయిడ్ పనితీరును మెరుగుపరుస్తుంది:

జింక్ థైరాయిడ్ హార్మోన్లు శరీరం జీవక్రియ, మానసిక స్థితి, శక్తి స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

## హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే.. వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు..

ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటోతెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

గుండెపోటుకు కారణాలు

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్టులు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..

ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

మద్యపానం: పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

ధూమపానం: పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.

## కష్టమైన సరే కాస్త అలవాటు చేసుకోండి.. 'మొక్కజొన్న రొట్టె' ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



మొక్కజొన్న ఉత్తరభారతంలో చాలా ఎక్కువగా వినియోగిస్తారు. ఇది సాధారణంగా శీతాకాలంలో వినియోగిస్తారు. దీనిని గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా వినియోగిస్తారు. ఈ మొక్క జొన్న రొట్టెలో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. కాబట్టి దీని వినియోగం ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కార్న్ బ్రెడ్ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కాలక్రమేణా బరువు తగ్గుతారు. ఈ రోటీలో టానిన్ కంటెంట్ చాలా ఎక్కువ. కాబట్టి మధుమేహాన్ని నివారిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు ఎటువంటి భయం లేకుండా మొక్కజొన్న రొట్టె తీసుకోవచ్చు. దీనితో పాటు, ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఐరన్, ఫాస్పరస్, జింక్ , వివిధ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. అనామ్లజనకాలు సమృద్ధిగా ఉంటాయి. మొక్కజొన్న పిండి కంటి చూపుకు కూడా చాలా మంచిది. మొక్కజొన్న పిండితో చేసిన రొట్టెలో కెరోటినాయిడ్లు, విటిమిన్-ఏ ఎక్కువగా ఉంటాయి. అందుకే ఇది మన ఆరోగ్యానికి ఎంతో మంచిది. ముఖ్యంగా కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. క్యాన్సర్, రక్తహీనత నివారణలో కూడా మొక్కజొన్న సహాయపడుతుంది. ఇది గ్లూటెన్ ఫ్రీ , బరువు తగ్గడానికి చాలా ప్రభావవంతంగా ఉంటుంది, ఎందుకంటే ఇందులో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్‌లు ఉంటాయి. ఇవి విచ్ఛిన్నం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఇది బరువును సరిగ్గా నిర్వహించడంలో సహాయపడుతుంది. కొన్నిసార్లు, జ్వరం పెరిగినప్పుడు, అన్నం తినడం ఇష్టం లేక కష్టంగా ఉంటుంది. అప్పుడు మొక్కజొన్న రొట్టె ఉపయోగకరమైన ఆహారం. అలాగే, ఈ రోటీని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది.

# ప్రజాసంస్కృతిని పెంపొందించే సాహిత్యం రావాలి

'సంస్కృతి' అంటే ఒక ఒక జాతి జీవన విధానం. ఇంగ్లీషులో సంస్కృతిని 'కల్చర్' అంటారు. కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె నుంచి వచ్చింది. దీని అర్థం 'సాగు'. కోలెరె అనే పదం అర్థం 'పండించడం'. దీనిని బట్టి ఈ పదాలు వ్యవసాయం చేయడం నుంచి ఉద్భవించాయని తెలుస్తుంది. ఒక సమాజంలో ఉన్న పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. మధ్య యుగాల్లో సంస్కృతి అంటే భూమిని సాగు చేసే విధానం. పునరుజ్జీవనోద్యమంలో 'పండించిన' మనిషి వికాసంగా మారింది. అవి సాహిత్యం, లలిత కళలకు సంబంధించినదిగా మారింది. 19వ శతాబ్దంలో, సంస్కృతిలో మంచి, మర్యాదలు, ఆచారాలు కలిశాయి. ఇప్పుడు సంస్కృతిలో విలువలు, నమ్మకాలు, భాష, సమాచార వ్యవస్థలు కూడా వచ్చి చేరాయి. సంస్కృతి డైనమిక్‌గా ఉంటుంది. అంటే సంస్కృతిలోని అంశాలు రూపాంతరం చెందుతాయని అర్థం. అవి ఇతర సంస్కృతుల ప్రభావానికి లోనవుతాయి కూడా. సంస్కృత భాషలో 'సంస్కృతి' అంటే 'సంస్కరణ చెందిన విషయం' అని అర్థం. సంస్కరణకు అర్థం చెడులో ఎంతో కొంత తగ్గించడం. ఆచారాలలో జరుగుతున్న చెడు పద్ధతులను కొంత మంచి మార్పు చేయాలని భావించేవారు సంస్కర్తలు. బ్రిటన్‌కు చెందిన ఎడ్వర్డ్ టైలర్ ప్రకారం సమాజంలో మానవులు అలవర్చుకున్న జ్ఞానమూ, నమ్మకాలూ, కళలూ, నీతులూ, చట్టాలూ, ఆచారాలు, అలవాట్లు, నైపుణ్యం, అవకాశం – ఈ విషయాలన్నింటినీ కలుపుకుని, ఆ సమాజం 'సంస్కృతి'గా నిర్వచించారు. టైలర్ దృష్టిలో సమాజం 'వర్గాల సమాజం' కాదు. వర్గభేదాల సంగతి అతనికి తెలియదు. యునెస్కో ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతాయి. ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీతం, కళ, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం, సినిమా – ఇలా సమాజపు జీవన విధానం ఆ సమాజపు సంస్కృతి అంటాం. ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడతాయి. వస్తువుల వినియోగమే కాకుండా ఆనాటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతి లోనివే. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కతి కిందకు వస్తాయి. ప్రపంచీకరణలో భారతీయ సంస్కృతి శరవేగంగా మార్పులు చెందుతోంది. ఏ జాతి సంస్కృతి అయినా ... దేని విశిష్టత దానిదే. కొందరు తమకు నచ్చిన కొన్ని అంశాలను ప్రమాణంగా పెట్టుకొని ఒక సంస్కృతి కంటే మరొక సంస్కతి గొప్పదని తీర్మానిస్తుంటారు. ఇది సరైన దృక్పథం కాదు. కవి బాలగంగాధర తిలక్ అన్నట్టు– 'యుగయుగానికి స్వభావం మారుతుంది/ అగుపించని ప్రభావాలకు లొంగుతుంది/ ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిరబిందువు / నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు'. ఉత్పత్తిక్రమం, ఉత్పత్తి



సంబంధాలు సమాజ స్వరూపాన్ని నిర్ణయిస్తాయని మార్క్సిస్టులు భావిస్తారు. సమాజంలో ఉత్పత్తిదారుల అవసరాలకు సరిపడా సంపద మిగిలితే అది సంస్కృతి నిర్మాణానికి, పెంపుదలకూ మూలమవుతుంది. ఆయా కాలాల్లో అలాంటి మిగులు ఉత్పత్తి ఉండబట్టే చైనాగోడ, ఈజిప్టు పిరమిడ్లూ నిర్మించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని చేజిక్కించుకున్న పాలకుల సంస్కృతే పాలితుల సంస్కృతిగా ప్రచారంలోకి రావటం చరిత్రలో చాలాసార్లు జరిగింది. చరిత్రలో భాగమే సంస్కృతి. సంస్కృతి నీడలా దానిని వెన్నంటి వుంటుంది. సంస్కృతికి సామ్రాజ్యవాదానికి గల గాఢమైన సంబంధాన్ని ఎడ్వర్డ్ డబ్ల్యు సెయిర్ కల్చర్ అండ్ ఇంపీరియలిజం అనే పుస్తకంలో విపులంగా చర్చించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు తులనాత్మక సాహిత్యాలను బోధించే ప్రొఫెసర్. సంస్కృతిలో రెండు అంశాలు ప్రాధాన్యం వహిస్తాయని ఆయన అంటారు. కళలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక విభాగాల్లో సమాజం సాధించిన అభివృద్ధి మొదటి అంశమైతే, రెండవది మానవుల అభిరుచి సున్నితమైన విషయాల్లో పెంపొందటం. కక్షలు కార్పణ్యాలతో నిండిపోయిన సమాజంలో సుఖశాంతుల్ని నెలకొల్పటం, సరైన సామాజిక అభిరుచుల్ని పెంపొందించటమే సంస్కృతిగా మేథ్యూ ఆర్నాల్డ్ భావించాడు. సామ్రాజ్యవాదం ఇప్పుడు 'సబాల్టరన్ స్టడీస్'ను ప్రోత్సహించటం పేరిట వివిధ జాతులు తమ మూలాలను అన్వేషించి, తెలుసుకొని, తమ జాతుల ఐడెంటిటిని నిలబెట్టుకోవాలని ప్రచారం చేస్తున్నది. ప్రపంచాన్ని చీలదీసే ప్రయత్నంలో అపారమైన నిధుల్ని కుమ్మరిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిధులు యువతరాన్ని ఎక్కువగానే ఆకట్టుకుంటున్నాయి. దీనివల్లే నేడు అనేక అస్థిత్వ వాదాలు పుట్టుకొచ్చాయి. నూరేళ్ల సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్నుంచి బయటపడటానికి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రారంభిస్తే అది ఢిల్లీ నుండి పల్లె వరకు పేద, మధ్య తరగతి ప్రజానీకాన్నేకాక, భౌతిక విలాసాల్లో బతికేస్తున్న సంపన్న వర్గాల్లో కూడా మనశ్శాంతి లేని సాంస్కృతిక సంక్షోభాన్ని సృష్టించింది. టీవీ సీరియళ్ల నిండా కోటీశ్వరుల కుటుంబాలే దర్శనమిస్తాయి. అవి ఎప్పుడూ పగతో, ప్రతీకారంతో, పోటీ, ఈర్ష్యాసూయలతో, పచ్చి స్వార్థంతో రగిలిపోతూ వుంటాయి. మౌఢ్యాలతో మునిగితేలుతుంటాయి. భయంకరమైన కుళ్లు సంస్కృతిని దేశమంతా వెదజల్లుతుంటాయి. కాకుంటే దాని ప్రభావం నుంచి బయటపడాలంటే 'ప్రపంచీకరణ' విలువలను తిరస్కరించే ప్రత్యామ్నాయ సంస్కృతికే సాధ్యపడుతుంది. ఒక కవి ప్రస్తుత పరిస్థితుల్ని ఇలా చెపుతాడు : 'వేల మైళ్ల దూరంలో మనిషికి మనిషికీ మధ్య ఇంటర్నెట్/ ఒకే గదిలో మనసుకూ మనసుకూ మధ్య వేల మైళ్లు'. ఇదీ నేటి వర్తమాన సంస్కృతి ! గ్రామాల్లో, పట్టణాల్లో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ప్రపంచీకరణ సంస్కృతి వెలుగులు నింపిందా, చీకట్లు పంచిందా చర్చించుకుంటేగానీ మనమెక్కడ ఉన్నామో అర్థం కాదు. మానవీయ విలువలైన కరుణ, దయ, జాలి, సాటి మానవుల పట్ల సానుభూతి, సంఘీభావం పెరిగాయా, తరిగాయా ఆలోచించాలి. కుటుంబ జీవితంలో భార్యభర్తల మధ్య, అత్తాకోడళ్ళ మధ్య, తల్లితండ్రులు బిడ్డల మధ్య సంబంధాల్ని ఏ విలువలు నడిపిస్తున్నాయో అవి కుటుంబ సౌఖ్యాన్ని పెంపొందిస్తున్నాయో లేదో పరిశీలించాలి. భాష అనేది సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. తమ తమ భావోద్వేగాలను ప్రజలు తమ మాతృభాషలోనే మనస్ఫూర్తిగా ఇతరులకు తెలియ చేయగలుగుతారు. వీటిని పరాయి భాషలో అంత శక్తివంతంగా వ్యక్తీకరించలేరు. కెన్యా రచయిత గూగీవా థియాంగో చెప్పినట్లు తుపాకీ శరీరాన్ని వశపరుచుకుంటుంది. భాష ఆత్మను వశపరచుకుంటుంది. ఇది మనభాషా సంస్కృతుల పరాయీకరణ గురించి తెలుపుతుంది. ఉదాహరణకు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ అనేవి పరాయి భాషా పదాలు. అమ్మా, నాన్న అనే పదాలకున్న శక్తి మమ్మీ, డాడీలలో ఉండదు. అవి కేవలం పిలుపులుగానే ఉంటాయి. పెద్దమ్మ, చిన్నమ్మ, పిన్ని, బుల్లెమ్మ, అత్త, మేనత్త అన్న రకరకాల బంధుత్వాలకు తెలుగులో విడివిడిగా పదాలుండగా ఇంగ్లీషులో 'ఆంటీ' అనే పదం ఒక్కటే ఉంది. పెదనాన్న, బాబాయి. చిన్నాన్న, మామ, మేనమామలకు బదులుగా ఇంగ్లీషులో అంకుల్ అనే పదం ఒక్కటే ఉంది. ఫలితంగా ఆ ఇంగ్లీషు పదాలు వాడుతున్న సందర్భంలో భావం ఖచ్చితంగా వ్యక్తీకరింపబడదు. ఆంటీ, అంకుళ్ళ సంతానమంతా ఇంగ్లీషులో 'కజిన్స్' అవుతారు. తెలుగులో అయితే అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, వదిన, మరదలు, భావ, బావమరిది ఇలా బహుముఖం గా ఉంటాయి. ఇది బంధు సంబంధాల్లో ఎక్కువ ఖచ్చితత్వాన్ని తెలుపుతుంది. 'ఆంటీ', 'అంకుల్' పిలుపుల్లో ఈ ఖచ్చితత్వం లేక, మన సంబంధాలు పరాయీకరణ చెందుతాయి.

అభ్యుదయవాదులు సమాజ ప్రయోజనం కోసం కళారూపాల్ని, సాహిత్యాన్ని ఉపయోగించాలని అన్నప్పుడు... సంప్రదాయవాదులు దాన్ని ప్రచారం కోసం చేస్తున్న కళలుగా చిత్రిస్తుంటారు. వందల సంవత్సరాలుగా కుప్పలు తెప్పలుగా వచ్చిన భక్తి సాహిత్యం కూడా భక్తి ప్రచారమే. భాగవతం వైష్ణవ మత ప్రచారం కోసమైతే, బసవ పురాణం శైవమత ప్రచారం కోసం రాశారు. బైబిలు క్రైస్తవ మత ప్రచారం కోసమైతే, ఖురాన్ ఇస్లాం మతం ప్రచారం కోసం రాశారు. అందువల్ల అభ్యుదయకరమైన మానవీయ సంస్కృతి నుంచి పెంపొందించే సాహిత్యాన్ని ప్రచారసాహిత్యమని కొట్టి పారేయడం సరైంది కాదు. సాహిత్యంలో, సినిమాల్లో అశ్లీల, భయానక అద్భుత ఘటనలు చొప్పించి ధనార్జన చేయడంతో పాటు వాటిని అపురూప కళాసృష్టిగా చలామణీ చేయడం నిత్యమూ గమనిస్తున్నాం. అలాంటప్పుడు సమాజశ్రేయస్సు కోసం, ఒక ఉన్నతమైన సమసమాజం కోసం సాహిత్య సృష్టి, కళా ప్రదర్శనలు దోహదపడితే వాటిని స్వాగతించాలి. మరింతగా విస్తృతపరచాలి. పెట్టుబడిదారీ సమాజంలో కళల్ని 'మార్కెట్' సంస్కృతిలోకి లాగేస్తున్నారు. సినీరంగ ప్రముఖులంతా కళాకారులే. కానీ వారు తమ రంగాన్ని 'వ్యాపారం'గా, 'పరిశ్రమ'గా గర్వంగా చెప్పుకుంటారు. ఆటలు కూడా (ఉదా. క్రికెట్, టెన్నిస్) వ్యాపారంగానే మారిపోయాయి. వ్యాపార సంస్థలకు ప్రచార సాధనాలు అయిపోయాయి. పెద్ద పెద్ద కంపెనీలు మహిళల సౌందర్యాన్ని వస్తువుల అమ్మకానికి వినియోగించుకుంటు న్నాయి. అందాల పోటీల నిర్వహణ వెనుక వున్నది కూడా ఈ వ్యాపార సంస్కృతే. కాబట్టి ఏ పదజాలం వెనుక ఎలాంటి భావజాలం దాగుందో గ్రహించాలి. ప్రచారకళల పేరుతో ప్రజాకళల్ని తక్కువ చేసే సంస్కృతిని వ్యతిరేకించాలి. అదే సందర్భంలో శిల్పనైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రజాకళలను పదును పెట్టుకోవాలి. ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త పియర్ బోర్దియు ప్ర కారం ... 'విద్య ఆధిపత్య తరగతి సంస్కృతిని శాశ్వతం చేస్తుంది'. దీన్నే అతను 'సాంస్కృతిక పునరుత్పత్తి' అన్నాడు. మన సమాజంలో ఆధిపత్య వర్గాల సంస్కృతి, లింగ అసమానత, ఇతర సామాజిక సంస్కృతి లక్షణాలు యువతరాలనికి బదిలీ చేయబడుతుంటాయి. దీన్ని గుర్తించి సరైన ప్రజా సంస్కృతి వ్యాప్తికి సాహిత్యకారులు, అభ్యుదయవాదులు కృషి చేయాలి

## వేకువ పిట్ట



నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.
నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ల కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.
గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.
బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకు
పాటు పడతాడు.
విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.
అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.
యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పదంలా
వ్యవసాయం ఎక్కిరించక మానడంలా.

## భూమిని మాటాడనివ్వు ..

మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళ
అటూ ఇటూగా సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ

# యాసభాషల సమాహారం వ్యాకరణం

**యాసభాషల సమాహారం వ్యాకరణం 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. భాషా సాహిత్యాలు బోధించే అధ్యాపకులూ కారు. పైగా కుహనా భాషా శాస్త్రవేత్తలు, రచయితలు కొందరు అసలు వ్యాకరణమే లేదని బుకాయించవచ్చు.**

లేదా ఏదో మెలిక పెట్టి ఉన్న వ్యాకరణాలకు సరైన ప్రచారం చేయనీయకుండా, విలువ తగ్గేలా అడ్డు పడుతుండవచ్చు. వారి భ్రమలను సమాజంపై రుద్దే ప్రయత్నమూ చేయవచ్చు. ఇలా కుయుక్తులు పన్నేవారు 'వ్యాకరణం' రాయబోయి విఫలమైనవారై ఉండాల'ని ఆధునిక ఆంగ్ల వ్యాకరణ వేత్త ప్రొఫెసర్ హెూలడే క్యాణించారు.

ఓ పరదేశీయుడు మన మధ్యలోకి వచ్చి తన అనుభవాలను గుదిగుచ్చి చెప్పగా.. ఎందరికి జ్ఞానోదయం కలిగిందన్నది ప్రశ్నార్థకమే! కానీ, మన తెలుగు గడ్డ మీద ఇదే వాస్తవం నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్నా నేటికీ మన విశ్లేషకులు సరిగ్గా స్పందించకపోవడం ఎంత దారుణం?

నిజమైన విద్వాంసుని దార్శనికత అన్ని కాలాల్లోనూ, విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరక నిలిచి ఉంటుంది. దీన్నే 'అమోఘం', 'ఆచంద్రార్కం' అని మన పెద్దలంటారు. అలాంటి అమోఘమైన 'వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని శేముషి వ్మాయ మహాధ్యక్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య ఎంతో దార్శనికతతో తెలుగు జాతికోసం రచించారు. ఇప్పుడు యాసా ప్రయుక్త రాష్ట్రాలుగా వేరైన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు భాష చదివే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది అతిశయోక్తి కాదు!వడ్లమూడి గోపాలకృష్ణయ్య తన 28వ ఏట అంటే 1956–57 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లోనూ తిరిగి, యాస భాషలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 1474 వాడుక భాషా సూత్రాల తో వ్యాకరణ గ్రంథం రచించారు. ఈ గ్రంథంలో పది (1.సంజ్ఞా పరిచ్ఛేదం, 2.సంధి పరిచ్ఛేదం, 3.శబ్ద పరిచ్ఛేదం, 4.కారక పరిచ్ఛేదం, 5.సమాస పరిచ్ఛేదం, 6.తద్ధిత పరిచ్ఛేదం, 7.క్రియాపరిచ్ఛేదం. 8.కృదంత పరిచ్ఛేదం, 9.వాక్యపరిచ్ఛేదం. 10.ప్రకీర్ణక పరిచ్ఛే దం) సూత్రాలను విపులీకరించారు. విశేషమేమం టే 'వక్ష్య మాణ విధి' చేత పదశబ్ద విభజన చేసి అనేక తెలంగాణ, ఆంధ్ర పదాలకు సూత్రాలు రచించారు. ఇదే ఆయన విశేష కృషికి తార్కాణమైంది.


సూత్రాలు ఎలా ఉన్నాయంటే?

వాడుక భాషా వ్యాకరణ గ్రంథంలోని సూత్రాలను కొన్నింటిని ఇక్కడ విపులీకరించాల్సి ఉన్నది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ చలామణిలో ఉన్నది 'రాజు శబ్దం', 'సంజ్ఞా పరిచ్ఛేదం' ప్రకారం 'దంత్యయుక్తం రాజు శబ్దం' అని వడ్లమూడి వారు సూత్రీకరించి.. రాజు శబ్దం సంస్కృత సమమే అయినా ఇకారాంతం కాకపోయినా దానికి పరంలో బహువచనం లేకపోయినా దంత్యయుక్తంగా కనిపిస్తున్నదని తాత్పర్యమిచ్చారు. ఉదాహరణగా 'రాజు–రాజులు–రాజును–రాజు చేత–రాజుకు' అన్న శబ్దాలిచ్చారు. ఇలాంటి అన్యభాషా పదాలెన్నో మన భాషలో లీనమైపోవడం వల్ల ప్రామాణికత ప్రాధాన్యాలు తగ్గే అవకాశం లేదు.

'నవలాదులు' గురించి వచ్చే ప్రస్తావనలో%ˆా%'దేశ్యా లైన నవలాదుల తుది దీర్ఘానికి హ్రస్వ అరుదుగా వస్తుంది' అని సూత్రం చెప్పారు. ఇందులో 'నవలా %--% నవల -నేజా - నేజ -లకోరీ -లకోరి - తేజీ -- తేజి' మొదలైనవి నవలాదులుగా విపులీకరించారు ఆయన.

'ఆనికి 'క' కారానికి ద్విత్వం విభాష' అన్న సూత్రరీత్యా 'ఆనికి–అనిక్కి' అంటూ వడ్లమూడి ఉభయ యాసా శబ్దాలకూ సమపీఠం చూపారు.

'పెండ్లి'–'పెళ్ళి' శబ్దాలకు రెండు వేర్వేరుగా చక్కని సూత్రాలు కట్టారు. తొలుత తెలంగాణలో చలామణి అయ్యే 'పెండ్లి' శబ్దాన్ని గమనిస్తే %ˆా% 'బహువచన




పరమైతే 'పెండ్లి' శబ్దానికి బిందు పూర్వక 'డు' వర్ణం ఆగమంగా వస్తుంది' అని సూత్రీకరించారు. పెండ్లిండులు %--% ఉత్వలోపం పెండిండ్లు–డాకు 'ళా' దేశం బిందులోపం –పెండ్లిళ్లు %--% పెండిండ్లతో %--% పెండ్లిళ్లతో %--% పెండ్లిండ్లలో %--% పెండ్లిళ్లలో– అని వివరణిచ్చారు.

ఆంధ్ర యాసలో వచ్చే 'పెళ్ళి' శబ్దాన్ని తీసుకుం టే– 'పెండ్లి డాకు 'ళా' దేశం విభాష' అని సూత్రీకరించి, పెండ్లి–పెళ్ళి–'ళా' దేశావస్థలో బిందులోపం నిత్యం–పెళ్లిళ్లుగా చూపారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం 'పెళ్ళిళ్ళు' శబ్దం మాత్రం ఉభయ యాసభాషల్లోనూ ప్రబలంగా నాటుకుపోయి ఉందన్నది గమనార్హం.

నుడుల గురించి వచ్చే ప్రస్తావనలో%ˆా% 'కొన్ని నుడుల ఆది మధ్య మాంతాల అత్వానికి ఇత్వం బహుళంగా వస్తుంది' అని సూత్రం చెప్పారాయన. ఈ సూత్ర రీత్యా
ఆది:–దబ్బడ–దిబ్బడ–టంగణా–టింగణా, మధ్య:–తడక–తడిక–నరయు–నరియు–నెరయు–నెరియు,
అంతం:–చిన్న–చిన్ని–పోలిక–పోలికి.

మరి కొన్ని నుడులకు మధ్యమాంతాల్లో అత్వానికి ఉత్వం బహుళంగా వస్తుందని సూత్రీకరించారు..
మధ్య: –నడచు–నడుచు–నడవడి–నడువడి–చదను–చదును., చలవ–చలువ–నలగు–నలుగు అంటూ పద వ్యుత్పత్తి భేదాలు చూపారు.

'కొన్ని పదాది మధ్యమాల్లో అత్వానికి ఎత్వం బహుళం' అన్న మరో సూత్రంలో%ˆా% ఉదాహరణగా
ఆది:–గడ–గెడ–గడ్డ–గెడ్డ–గంతులు–గెంతులు, –నమిలి–నెమిలి–మట్టె–మెట్టె, మయివడి–మెయివడి–రక్కొను–రెక్కొను పదాలిచ్చారు.

'కొన్నిచోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం' అని సూత్రం చెప్పి, ఆది పదం ఉదాహరణగా.. ఇసుళ్లు–ఉసుళ్లు–ఇసుక– ఉసుక' అని వివరించారు.

మధ్య: –మొగిలి–మొగులు–మొయిలు–మొయులు–అరిది–అరుదు.. అలికిడి–అలుకుడు–కానిక–కానుక–కుత్తిక–కుత్తుక, నాలిక– నాలుక–పిచ్చిక–పిచ్చుక అని పేర్కొన్నారు.

అందున వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తాలౌతున్నాయన్న సూత్రంలో.. నాకలోకం నందుంచి –నాకలోకం నందుండి %--% నడానుంచి %--% నడాన నుండి, నడాన్నుంచి– నడాన్నుండి మొదలైన శబ్దాలు ప్రయుక్తాలవుతున్నాయని చూపారు.

'త్రికాదుల మీది కడ శబ్దం 'క' వర్ణానికి లోపం పూర్వ హ్రస్వానికి దీర్ఘం బహుళం' అన్న సూత్రం కింద%ˆా% అ–కడ–ఆడ–అక్కడ, ఈ–కడ–ఈడ–ఇక్కడ, ఏ– కడ–ఏడ–ఎక్కడ, ఆది శబ్దం చేత–పెండల–కడ–పెండలాడ–పెండలకడబీ తల–కడ–తలాడ–తలగడ ఇత్యాదులు గ్రాహ్యాలుగా వడ్లమూడి చూపారు.

'అద్విరుక్తాలైన తడవాదులు ప్రాయికంగా సంఖ్యా పూర్వకాలవుతాయి' అన్న సూత్రంలో..ఒకతడవ–రెండు తడవలు మొదలైనవి ప్రయుక్తాలవుతాయి.

ఇక్కడ తడవ–తూరి–తేప–సారి–మారు ఇత్యాదులు ఉభయ యాసల్లో నూ 'తడవాదులుగా' వడ్లమూడి పేర్కొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శుక్రవారం 13 జూన్ 2025

# నల్ల కలువ అవతార్‌లో త్రిప్తి

'యానిమల్' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన త్రిప్తి డిమ్రి గత ఏడాది బ్యాక్ టు బ్యాక్ మూడు సినిమాల్లో నటించింది. ముఖ్యంగా ఈమె నటించిన భూల్ భులయ్యా 3 సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే యానిమల్ సినిమాలో ఓవర్ డోస్ శృంగార సన్నివేశాల్లో నటించి గుర్తింపు దక్కించుకోవడం వల్ల అన్ని సినిమాల్లోనూ అలాంటి పాత్రల్లో నటించే అవకాశాలు వస్తున్నాయట. దాంతో త్రిప్తి సినిమాల ఎంపిక విషయంలో ఆచితూచి వ్యవహరిస్తుంది. ఇటీవల ఒక స్టార్ హీరో సినిమాలో త్రిప్తి హీరోయిన్‌గా ఎంపిక అయి, ఆమెకు ఉన్న ఇమేజ్ కారణంగా తప్పించారనే వార్తలు వస్తున్నాయి. త్రిప్తి ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తోంది.

ధడక్ 2 సినిమాతో పాటు ఇంకా టైటిల్ ఖరారు కానీ మరో సినిమాలోనూ త్రిప్తి ప్రస్తుతం నటిస్తోంది. ఆ రెండు సినిమాలతో ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద సందడికి సిద్ధం అవుతున్న త్రిప్తి తనపై ఉన్న ఇమేజ్‌ను తొలగించుకునే ప్రయత్నాలు చేస్తుంది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు వస్తే తప్పకుండా మెప్పిస్తాను అనే నమ్మకంతో ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అవకాశాల కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పుకొచ్చింది. సినిమాల్లో అందాల తారగా కంటే ఉత్తమ నటిగా గుర్తింపు దక్కించుకోవడం కోసం ఎదురు చూస్తున్నట్లు త్రిప్తి చెప్పుకొచ్చింది. అంతే కాకుండా ఈమె సౌత్ సినిమాల్లోనూ నటించేందుకు రెడీ అంటూ ఒక ఇంటర్వ్యూలో ఓపెన్‌గానే చెప్పుకొచ్చింది.



సినిమాల్లో బిజీ బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి త్రిప్తి బ్లాక్ డ్రెస్‌లో సర్‌ప్రైజ్ చేసింది. పెద్దగా స్కిన్ షో చేయకుండానే స్టైలిష్ లుక్‌లో త్రిప్తి ఆకట్టుకుంది. బ్లాక్ డ్రెస్‌లో చూపు తిప్పనివ్వడం లేదంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్‌లో అందంగా ఉన్న త్రిప్తిని వెండి తెరపై శృంగార తార పాత్రలో చూసేందుకు ఎక్కువ శాతం మంది ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు. ఫిల్మ్ మేకర్స్ సైతం అదే విధంగా ఆమెను చూపించాలని భావిస్తున్నారు. కానీ త్రిప్తి మాత్రం నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు చేసేందుకు ఎదురు చూస్తుంది.సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్‌లోనూ ఈ అమ్మడు సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకుంటుంది అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. యానిమల్ సినిమా విడుదలైన వెంటనే ఒక సౌత్ సినిమాలో ఈమెకు ఆఫర్ వచ్చిందనే టాక్ వచ్చింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమా పట్టాలెక్కలేదు. త్వరలోనే సౌత్‌లో ఈమె నటిస్తుందేమో చూడాలి. యానిమల్ సినిమాకు సీక్వెల్‌గా రాబోతున్న యానిమల్ పార్క్‌లో ఈమె పాత్ర ఏమైనా ఉండే అవకాశం ఉందా అంటూ పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# పీకాక్ పై జాన్వీ ధగధగలు జివ్వు మనిపించేలా!




బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ ఫ్యాషన్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిష్ ఎంపికల్లో తానో బ్రాండ్ అని తొలి నాళ్లలో ముద్ర వేసేసింది. అటుపై నటిగా పరిణితి చెందుతోన్న క్రమం కొద్ది ఎంపికల్లో మరింత యూనిక్ స్టైల్ ని అనుసరించడం మొదలు పెట్టింది. బ్యూటీ పరంగా ఎలివేషన్ కోసం అమ్మడు సరిహద్దులు ఎప్పుడో దాటిపోయింది. విదేశీ మోడల్స్ నే తలపించేలా? ఎన్నో ఎంపికల్లో మెరిసింది. మురిపం నెక్ట్స్ లెవల్ అనొచ్చు. డిజైనర్ దుస్తుల్లో జాన్వీ స్టైల్ కా బాప్ అనిపించింది. పింక్ అండ్ రెడ్ కాంబినేషన్ ఎంపికలో ఎంతో ఆకర్షణీయంగా హైలైట్ అవుతుంది. గులాబీ రంగు బాటమ్ పై మ్యాచింగ్ టాప్ ధరించి ఆద్యంతం స్కిన్ షోని హైలైట్ చేసింది. ఆ డిజైనర్ ని మరింత అందంగా తీర్చిదిద్దేలా ఎరుపు రంగు ఫ్లోరల్ ఎంపిక మరింత ఆకర్షణీయంగా మలిచింది. ఇక జాన్వీ ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ..హెయిర్ స్టైల్..అలంకరణ ప్రతీది మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఇప్పటికే అమ్మడు పీకాక్ కోసం చాలా సందర్భాల్లో ఫోటో సెషన్లు ఇచ్చింది. డిజైనర్ దుస్తుల్లో వివిధ భంగిమల్లో జాన్వీ అందాలతో కుర్రకారుని ఆకర్షించిన సందర్భాలెన్నో. పీకాక్ కవర్ పేజీలు అంటేనే బాలీవుడ్ భామలకు ఓ బ్రాండ్. జాన్వీలాంటి ఫేం ఉన్న బ్యూటీ మెరిసిందంటే? మరింత సంచలనమే.ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది. జాన్వీ అభిమానులు ఆమె అందాన్ని పొగిడేస్తూ రకరకాల కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఇక జాన్వీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. తెలుగు, హిందీ అంటూ రెండు భాషల్ని దున్నేస్తుం ది . యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన 'దేవర'లో నటిస్తోంది. ఇది పూర్తి కాగానే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో మరో సినిమా చేయనుంది. జాన్వీ ఊ కొట్టాలేగానీ ఇంకా చాలా మంది హీరోలు, దర్శకులు వెయిట్ చేస్తున్నారు.

# రాబిన్‌హుడ్ కు బన్నీ సినిమాతో పోలికా..?



నితిన్ హీరోగా నటించిన రాబిన్‌హుడ్ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది. సినిమాను ప్రమోట్ చేయడానికి దొరికిన ఏ ఛాన్స్ ను చిత్ర యూనిట్ వదులుకోవడం లేదు. హీరో నితిన్ దగ్గర నుంచి డైరెక్టర్ వెంకీ కుడుముల, హీరోయిన్ శ్రీలీల, నిర్మాత రవి శంకర్ అందరూ అన్ని ఏరియాలు తిరిగి రాబిన్‌హుడ్ ను ప్రమోట్ చేస్తున్నారు.%ప్రమోషన్స్ లో భాగంగానే పలు ఈవెంట్లు, పాడ్‌కాస్ట్ లు, ఇంటర్వ్యూలు, మాల్ విజిట్స్, కాలేజ్ ఈవెంట్లు ఇలా దేన్నీ వదలడం లేదు. రాబిన్‌హుడ్ తప్పకుండా విజయం సాధిస్తుందని చిత్ర యూనిట్ మొత్తం ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్నారు. కంటెంట్ పై నమ్మకంతోనే డైరెక్టర్ వెంకీ కుడుముల వైజాగ్ ఏరియా రైట్స్ ను కొని సినిమాను రిలీజ్ చేస్తున్నాడు.ఇదిలా ఉంటే నితిన్ తన రాబిన్‌హుడ్ సినిమాను అల్లు అర్జున్ నటించిన జులాయి సినిమాతో పోలుస్తున్నాడు. రాబిన్‌హుడ్ ఎలా ఉంటుందనేది చెప్పాలంటే అల్లు అర్జున్ నటించిన జులాయి సినిమాలా ఉంటుందని చెప్పాడు. ఆ సినిమాలో హీరో, విలన్ మధ్య ఎలాంటి మైండ్ గేమ్స్ ఉంటాయో, ఆ సినిమాలో ఎలాంటి కామెడీ ఉంటుందో రాబిన్‌హుడ్ కూడా అలానే ఉంటుందని చెప్పాడు.రాబిన్‌హుడ్ లో తనకు, దేవదత్త నాగేకు మధ్య ఆడియన్స్ ఎగ్జైట్ అయ్యే మైండ్ గేమ్స్ ఎన్నో ఉంటాయని, ఆ ఎగ్జైట్‌మెంట్ అందరినీ కట్టిపడేస్తుందని నితిన్ చెప్పాడు. జులాయి సినిమా తర్వాత రాజేంద్ర ప్రసాద్ గారు రాబిన్‌హుడ్ లో ఫుల్ లెంగ్త్ రోల్ చేశారని, ఆ సినిమాలో అల్లు అర్జున్, రాజేంద్ర ప్రసాద్ మధ్య వచ్చే కాంబినేషన్ సీన్స్ ను ఆడియన్స్ ఎలా ఎంజాయ్ చేశారో, ఈ మూవీలోని రాజేంద్ర ప్రసాద్ సీన్స్ ను చూసి కూడా అంతే ఎంటర్టైన్ అవుతారని, ట్రైలర్ రిలీజ్ అయ్యాక ఈ విషయంలో అందరికీ ఓ క్లారిటీ వస్తుందని నితిన్ తెలిపాడు.మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా, ఈ సినిమాలో అదిదా సర్‌ప్రైజు అనే స్పెషల్ సాంగ్ లో హీరోయిన్ కేతిక శర్మ డ్యాన్స్ చేసింది. రాబిన్‌హుడ్ లో ఆస్ట్రేలియన్ స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఓ స్పెషల్ క్యామియో చేసిన సంగతి తెలిసిందే. ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ఆయనే చీఫ్ గెస్టుగా వచ్చే అవకాశముంది.



# మాజీలిద్దరు మళ్లీ బ్యాచిలర్ అయ్యేనే!

ఆదిత్యారాయ్ కపూర్-శ్రద్ధాకపూర్ మధ్య ఏ రేంజ్ లవ్ స్టోరీ నడిచిందో తెలిసిందే. 'ఆషీకీ-2' లో ఆన్ స్ర్కీన్ పై రొమాంటిక్ లవ్ స్టోరీలో కలిసి నటించి...ఇద్దరు రియల్ లవ్ స్టోరీలో మునిగిపోయారు. కొన్నాళ్ల పాటు బాలీవుడ్ లో బెస్ట్ లవర్స్ గా కొనసాగారు. ఇద్దరి మధ్య అన్యోన్యత చూసి పెళ్లి చేసుకోవడం ఖాయమనుకున్నారు. ఇద్దరి మధ్య అంతటి సీరియస్ లవ్ ట్రాక్ నడిచింది అప్పట్లో. కానీ కాలం ఆ ప్రేమను దూరం చేసింది.ఇద్దరి మధ్య ఎడబాటు మొదలవ్వడంతో బ్రేకప్ తో వేరయ్యారు. ఆ తర్వాత ఎవరి ప్రయాణం వారిది అన్నట్లుగా ముందుకు సాగారు. చాలా కాలం పాటు మళ్లీ లవ్ లో పడింది లేదు. కొన్నేళ్ల తర్వాత మళ్లీ ఆదిత్యా రాయ్ కపూర్...యువ నాయిక అనన్యా పాండేకి దగ్గరయ్యాడు. వీళ్లిద్దరి మధ్య కూడా ప్రేమ పరుగులే పెట్టింది. పరిచయం స్నేహంగా మారడం..అటుపై అది ప్రేమగా రూపాంతరం చెందడంతో? బాండింగ్ మరింత బలపడింది. కానీ అది కూడా కొంత కాలమేనని బ్రేకప్ తో జనాలకు అర్దమైంది. ఇటీవలే ఈ జోడీ కూడా వేరయ్యారు. బ్రేకప్ పార్టీని సైతం ఎంతో గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ప్రత్యేకంగా స్నేహితుల్ని ఆహ్వానించి మరీ విడిపోతున్నామని చెప్పి పుల్లుగా పార్టీ ఎంజాయ్ చేసారు. సరిగ్గా ఇదే సమయంలో శ్రద్ధాకపూర్ కూడా రాహుల్ మోడీతో సీరియల్ లవ్ లో ఉన్నట్లు నెట్టింట ప్రచారం ఊపందుకుంది. కలిసి పార్టీలకు వెళ్లడం...వెకేషన్లకు వెళ్లడం..ఎయిర్ పోర్టులో జంటగా చిక్కడం వంటి సన్నివేశాలో వీళ్లిద్దరి మధ్య వీడదీయరాని బంధం ఏర్పడిందని బాలీవుడ్ మీడియా కోడై కూసింది. అయితే ఇది కూడా మూడు నాళ్ల ముచ్చటేనని గత నెలలోనే తేలిపోయింది. రాహుల్ మోడీని శ్రద్ధా కపూర్ ఇన్ స్టాలో అన్ ఫాలో చేయడంతో ఇది తెగిపోయిన బంధమేనని మీడియాలో హైలైట్ అయింది. అలా ఆదిత్యారాయ్ కపూర్-శ్రద్ధ కపూర్ మళ్లీ ఏకాకులుగా మారారు. ప్రస్తుతం ఇద్దరు బాలీవుడ్ లో తోడు లేని బ్యాచిలర్స్. మరి మళ్లీ ఆ ఇద్దరు కలిసే అవకాశం ఏదైనా? ఉందా? అన్నది చూడాలి.

# తాప్సి క్రేజీ సీక్వెల్.. రెస్పాన్స్ ఎలా ఉందంటే..



తాప్సి, విక్రాంత్ మస్సే లీడ్ రోల్ లో 2021లో వచ్చిన హసీనా దిల్ రుబాకి నెట్ ఫ్లిక్స్ లో విపరీతమైన ఆదరణ లభించింది. మూవీకి ఏవరేజ్ టాక్ వచ్చిన కూడా ఓటీటీలో మాత్రం ఆ టైంలో మూవీ హైయెస్ట్ వ్యూవర్ షిప్ ని సొంతం చేసుకుంది. ఫ్యామిలీ క్రైమ్ థ్రిల్లర్ జోనర్ లో ఆ సినిమా తెరకెక్కింది. తాప్సి, విక్రాంత్ భార్య భర్తలుగా మొదటి పార్ట్ లో నటించారు. హసీనా దిల్ రుబాకి సీక్వెల్ గా ప్యార్ అయి హసీనా దిల్ రుబా మూవీ వచ్చింది. ఇందులో కూడా విక్రాంత్ పాత్ర ఉంటుంది. అయితే ఫ్లాష్ బ్యాక్ నెరేషన్స్ లోనే ఆయన క్యారెక్టర్ ఉంటుంది. డైరెక్ట్ ఓటీటీలోనే ఈ మూవీ రిలీజ్ అయ్యింది. మొదటి సినిమా మీద ఉన్న హైప్ కారణంగా ఈ సీక్వెల్ కి కూడా ఓటీటీ ప్రేక్షకుల నుంచి మంచి అటెన్షన్ క్రియేట్ అయ్యింది. తాప్సికి కూడా ఈ మధ్య సరైన సక్సెస్ లేకపోవడంతో ఈ సీక్వెల్స్ పై చాలా హోప్స్ పెట్టుకుంది. ఇదిలా ఉంటే ఆగష్టు 9న రిలీజ్ అయిన ప్యార్ అయి హసీనా దిల్ రుబాకి పబ్లిక్ నుంచి మిక్స్డ్ టాక్ వస్తోంది. సినిమాలో థ్రిల్లర్ ఎలిమెంట్స్, తో పాటు ఇంటరెస్టింగ్ ట్విస్ట్ లు ఉన్నాయని అంటున్నారు. సినిమా కథలోకి వెళ్తే రాణి, రిషబ్ వేరొక ప్రాంతానికి వెళ్ళిపోయి వారి ఐడెంటిటీ మార్చుకొని హ్యాపీగా బ్రతుకుతూ ఉంటారు. సీక్రెట్ గా కలుస్తూ వేరొక దేశం వెళ్లిపోవాలని అనుకుంటారు. నీల్ మేనమామ ఈ కేసు అనుమానాలు వ్యక్తం చేయడంతో మరల కేసుని రీఓపెన్ చేస్తారు. దీంతో వారి ప్లాన్ తలక్రిందులు అవుతుంది. తరువాత కథ ఇంటరెస్టింగ్ కోణంలోకి వెళ్తుంది. ఊహించని ట్విస్ట్ లతో సాగుతుంది.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151Published form Taili Ramakrishna H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084. Telangana. Editor. Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015.